ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 29.01.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను అధిగమించి పరిష్కారాలు సాధించడంలో సఫలీ కృతమవుతామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. ప్రధాన మంత్రి అర్బన్ ఆవాస్ యోజన పథకం ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు కోటి 64 లక్షలకు పైగా ఇళ్లను మంజూరు చేసినట్లు ప్రభుత్వం తెలిపింది.
3. ఈ నెల 31వ తేదీన భారత్ లో జరిగే రెండవ భారత్-అరబ్ విదేశాంగ మంత్రుల సమావేశానికి భారత్, యూఏఈ సంయుక్తంగా-అధ్యక్షత వహిస్తాయి.
4. ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్‌లలో ఈరోజు దట్టమైన పొగమంచుతో కూడిన చలిగాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

------------------------

**REV. PAR-PM**

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను దేశం ఇప్పుడు అధిగమిస్తోందని, సుస్థిర పరిష్కారాల మార్గంలోకి దృఢంగా అడుగుపెడుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. తమ ప్రభుత్వం సంస్కరణలు, పనితీరు, పరివర్తనకు ప్రతీకగా నిలిచిందని అన్నారు. ఈరోజు పార్లమెంట్ భవన సముదాయంలో మీడియాతో మాట్లాడుతూ మోదీ... సంక్షేమ పథకాలను చివరి లబ్ధిదారుడి వరకు చేర్చడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించడానికి, రాబోయే 25 సంవత్సరాలు కీలకమని అన్నారు. నిన్న పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి చేసిన ప్రసంగం, దేశంలోని 140 కోట్ల ప్రజల విశ్వాసానికి ప్రతిబింబమని పేర్కొన్నారు.

**S/B - PM MODI**

ఇటీవల భారత్-యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఖరారు అయిన సందర్భంగా, ఆత్మవిశ్వాసం, పోటీతత్వం ఉత్పాదకత కలిగిన దేశం దిశగా - ఒక కీలకమైన ముందడుగు అని ప్రధానమంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. దేశంలో ఉత్పత్తిదారులు ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భారతదేశ ప్రజాస్వామ్యం, ప్రజలు - ప్రపంచానికి ఆశాకిరణాలని, ఇప్పుడు ఈ దేశం అందరి దృష్టిని ఆకర్షించే కేంద్రంగా మారిందని మోదీ పేర్కొన్నారు.

**S/B - PM MODI**

**NSD**

-----------------------

**LS-HOUSING**

ప్రధాన మంత్రి అర్బన్ ఆవాస్ యోజన పథకం ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు కోటి 64 లక్షలకు పైగా ఇళ్లను మంజూరు చేసినట్లు ప్రభుత్వం తెలిపింది. లోక్‌సభలో ఈరోజు ప్రశ్నోత్తరాల సమయంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి తోఖన్ సాహు మాట్లాడుతూ... మొత్తం మంజూరైన ఇళ్లలో 98 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించినట్లు చెప్పారు. కోటి మందికి పైగా ఈ పథకం ప్రయోజనాలు పొందారని మంత్రి చెప్పారు. సబ్ కా సాథ్-సబ్ కా వికాస్ అనే దార్శనికతతో ప్రభుత్వం పనిచేస్తోందని, ఈ మంత్రంతో మైనారిటీ వర్గాలకు చెందిన ప్రజలకు 22 లక్షల ఇళ్లు, షెడ్యూల్డ్ తెగలు, షెడ్యూల్డ్ కులాల వారికి 24 లక్షల ఇళ్లు, ఓబీసీ వర్గాలకు 42 లక్షల ఇళ్లు మంజూరు చేసినట్లు ఆయన వివరించారు. మహిళలకు 90 లక్షల ఇళ్లు మంజూరు చేసినట్లు కూడా సాహు చెప్పారు.

**NSD**

-----------------------

**AMIT SHAH-ASSAM VISIT**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా అస్సాంలో రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈ సాయంత్రం దిబ్రూగఢ్ చేరుకుంటారు. రేపు అస్సాం శాసనసభ రెండవ భవన సముదాయం, ఎమ్మెల్యే హాస్టల్, వన్యప్రాణుల ఆరోగ్యం - పరిశోధన సంస్థకు శంకుస్థాపన చేస్తారు. 35 వేల సామర్థ్యం గల అత్యాధునిక స్టేడియం మొదటి దశను ప్రారంభిస్తారు. స్టేడియం రెండవ దశకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం గువాహటిలోని రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యాలయంలో పార్టీ శ్రేణులతో చర్చలు జరుపుతారు.

**NSD**

------------------------

**PIYUSH GOYAL-FTA**

భారత్-యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ నాయకుడు జైరాం రమేష్ చేసిన విమర్శలను వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ తీవ్రంగా ఖండించారు. ఈ ఒప్పందం భారత్, EU రెండు దేశాలకు ఉపయోగపడే ఒప్పందం అని చెప్పారు.

**NSD**

------------------------

**RANDHIR JAISWAL-FOREIGN MINISTERS**

ఈ నెల 31వ తేదీన భారత్ లో జరిగే రెండవ భారత్-అరబ్ విదేశాంగ మంత్రుల సమావేశానికి భారత్, యూఏఈ సహ-అధ్యక్షత వహిస్తాయి. రెండవ భారత్-అరబ్ విదేశాంగ మంత్రుల సమావేశంలో ఇతర అరబ్ లీగ్ సభ్య దేశాల విదేశాంగ మంత్రులు, అరబ్ లీగ్ సెక్రటరీ జనరల్ పాల్గొంటారు. ఈ సమావేశానికి హాజరయ్యేందుకు సూడాన్ రిపబ్లిక్ విదేశాంగ మంత్రి మొహియెల్దిన్ సలీం అహ్మద్ ఇబ్రహీం, పాలస్తీనా విదేశాంగ మంత్రి వర్సెన్ అఘాబేకియన్, కొమొరోస్ విదేశాంగ మంత్రి మొహమ్మద్ చాన్ఫియో భారత్ కు చేరుకున్నారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఈ నాయకులకు స్వాగతం పలికారు. వారి పర్యటన భారత్, అరబ్ దేశాల ప్రజల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని అన్నారు.

**NSD**

------------------------

**BEATING RETREAT 2026**

77వ గణతంత్ర దినోత్సవ వేడుకల ముగింపును సూచించే 'బీటింగ్ రిట్రీట్' కార్యక్రమం ఈరోజు న్యూఢిల్లీలోని విజయ్ చౌక్‌లో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు కేంద్ర మంత్రులు హాజరవుతారు. భారత సైనిక, నావికా, వైమానిక దళం, కేంద్ర సాయుధ దళాల బృందాలు ఈ కార్యక్రమంలో బ్యాండ్ ప్రదర్శనలను ఇస్తాయి. భారతీయ ఘనమైన సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా, ఈ ఏడాది విజయ్ చౌక్ వద్ద అతిథుల కోసం ఏర్పాటు చేసిన సీటింగ్ ఎన్‌క్లోజర్లకు భారతీయ సంగీత వాయిద్యాల పేర్లను పెట్టారు.

**NSD**

------------------------

**PM-BEATING RETREAT**

ఈ సాయంత్రం జరగనున్న బీటింగ్ రీట్రీట్ వేడుక గణతంత్ర దినోత్సవ వేడుకల ముగింపుకు ప్రతీక అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ వేడుక సందర్భంగా భారతదేశపు సైనిక వారసత్వం, బలం ప్రదర్శించబడుతుందని సోషల్ మీడియా పోస్ట్‌లో మోదీ పేర్కొన్నారు. దేశ రక్షణ కోసం తమ జీవితాలను అంకితం చేసే సాయుధ దళాల పట్ల యావత్ దేశం గర్విస్తోందని మోదీ అన్నారు.

**NSD**

------------------------

**RAJNATH- BEATING RETREAT**

బీటింగ్ రిట్రీట్ వేడుక ఒక గౌరవప్రదమైన సంప్రదాయమని - రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈ వేడుక సాయుధ దళాల క్రమశిక్షణ, ఐక్యత స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని రాజ్ నాథ్ సింగ్ సామాజిక మాధ్యమ పోస్ట్‌లో పేర్కొన్నారు.

**NSD**

------------------------

**IMD WEATHER**

ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్‌లలో ఈరోజు దట్టమైన పొగమంచుతో కూడిన చలిగాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. బీహార్, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, సిక్కిం, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో దట్టమైన పొగమంచు కమ్ముకుంటుందని పేర్కొంది. జమ్ము, కాశ్మీర్, లద్దాఖ్, గిల్గిట్, బాల్టిస్తాన్, ముజఫరాబాద్‌లలో కూడా ఇలాంటి పరిస్థితులే ఉంటాయని IMD తెలిపింది.

**NSD**

------------------------

**CRICKET- T20**

విశాఖపట్నంలో నిన్న రాత్రి జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో భారత్, న్యూజిలాండ్ చేతిలో 50 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 215 పరుగులు చేసింది. లక్ష్యాన్ని చేధించే దిశగా బ్యాటింగ్ చేపట్టిన భారత జట్టు 18.4 ఓవర్లలో 165 పరుగులకే ఆలౌట్ అయింది. కాగా ఐదవది, చివరి మ్యాచ్ ఆదివారం తిరువనంతపురంలోని గ్రీన్‌ఫీల్డ్ స్టేడియంలో జరగుతుంది.

**NSD**

------------------------

**INDIA-UAE FOOD PARTNERSHIP**

ప్రపంచ ఆహార ఆర్థిక వ్యవస్థలో పెరుగుతున్న భారత్ పాత్ర, UAE తో భాగస్వామ్యం గురించి గల్ఫ్ ఫుడ్ ప్రపంచ ఆర్థిక సదస్సులో ప్రస్తావించారు. సీనియర్ ప్రభుత్వ అధికారులు, పరిశ్రమ నాయకులు ఆహార, పానీయాల రంగంలో ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేయడం గురించి చర్చించారు. ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ కార్యదర్శి అవినాష్ జోషి భారత-కేంద్రీకృత సమావేశంలో కీలక ప్రసంగం చేస్తూ - విలువ ఆధారిత ఆహార ప్రాసెసింగ్,

సరఫరా UAE తో సహకారాన్ని విస్తరించడంపై ప్రపంచ ఆహార నాయకుడిగా భారత్ ఆవిర్భావాన్ని తెలియజెప్పారు.

**NSD**

**-----------------------**

**SUDHA : SAPNA DPP 29.01.2026**

**REV. PAR-PM**

Prime Minister Narendra Modi has said that the country is now moving beyond long-term pending problems and is firmly stepping onto the path of long-term solutions. He said his government has been identified with Reform, Perform, and Transform and the country has now boarded the Reform Express. Addressing the media at the Parliament House complex in New Delhi today on the second day of the Budget Session, Mr. Modi said, the government has laid emphasis on last mile delivery of the welfare schemes. He said, the next 25 years will be crucial to achieve the goal of Vikshit Bharat by the year 2047. He said, the President’s address to both the Houses of the Parliament yesterday, was the expression of the trust of 140 crore people of the country.

**(S/B -PM)**

On the recent finalization of India-EU Free Trade Agreement (FTA), the Prime Minister expressed confidence that this is a major step in the direction of a confident, competitive and productive India. He said, a new market has opened up and the country’s manufacturers must take advantage of the FTA. He said, India’s democracy and demography are the hope for the world, and now the country has become a centre of attraction.

**(S/B -PM)**

On the second day of the Budget Session of the Parliament, Mr Modi said, this is time for solution rather than disruption as the country is moving forward. He urged everyone to act constructively for the development of the nation. He said, in this temple of democracy, Parliamentarians have the opportunity to send a clear message to the global community about the country's capabilities, and its dedication towards democracy.

**(S/B- PM)**

**<><><> Bhupendra/Akshit/Mail/1131 hrs**

**SUDHA : SAPNA DP-I**

**29.01.2026**

**AMIT SHAH-ASSAM VISIT**

Union Home Minister Amit Shah will arrive in poll-bound Assam on a two-day visit this evening and will spend the night at Dibrugarh. Tomorrow, the Union Minister will lay the foundation stone of the second complex of the Assam Assembly, MLA Hostel and the Institute of Wildlife Health and Research in Dibrugarh. The Minister will also inaugurate the first phase of an ultra-modern, 35 thousand-capacity stadium at Dibrugarh and lay the foundation stone for the second phase of the stadium.

Later in the day, he will hold a discussion with party members at the State BJP headquarter in Guwahati.

**<><>AMINUL/GUWAHATI/MAIL/1103HRS**

**SUDHA DP-I 29.01.2026**

**RANDHIR JAISWAL-FOREIGN MINISTERS**

India will host the 2nd India-Arab Foreign Ministers' Meeting on the 31st of this month. The meeting will be co-chaired by India and the UAE. Foreign Ministers of other Arab League Member States and Arab League Secretary General will participate in the 2nd India-Arab Foreign Ministers' Meeting.

Foreign Affairs Minister of the Republic of Sudan Mohieldin Salim Ahmed Ibrahim, Palestine's foreign affairs Minister Varsen Aghabekian and the Foreign Minister of Comoros Mohamed Mbaé Chanfiou have arrived in India to attend the meeting. External Affairs Ministry spokesperson Randhir Jaiswal, in a social media post, welcomed the leaders and said that their visit will further strengthen people to people ties between India and Arab countries.

**PRIYA/1035**

**SHUKLA MP-I**

**29.01.2026**

**PM - PUNJAB VISIT**

Prime Minister Narendra Modi will visit Dera Sachkhand Ballan in Jalandhar on Sunday on the occasion of Guru Ravidas Jayanti. Union Minister Ravneet Singh Bittu said that Mr Modi will reach the dera in the afternoon after attending the Budget session in Parliament in the morning. The Prime Minister’s visit will coincide with Guru Ravidas Jayanti. In the past few years, Mr Modi has been travelling to Seer Govardhan, the birthplace of Guru Ravidas in Varanasi, which falls in his constituency. Dera Sachkhand Ballan in Jalandhar is considered one of the most revered places for Ravidassia community in Punjab. The head of Dera Ballan, Sant Niranjan Dass, was selected for this year's Padam Shri award. Sant Niranjan Dass heads the religious places in Varanasi as well as in the Ballan dera.

**CB/RAJESH BALI/JALANDHAR/MAIL/0658**

**SUDHA DP-I 29-01-2026**

**PM-BEATING RETREAT**

Prime Minister Narendra Modi today said that the Beating Retreat ceremony, which will be held this evening, symbolizes the conclusion of the Republic Day celebrations. In a social media post, Mr Modi added that during the ceremony, the strength of India’s rich military heritage will be displayed. He said that the whole country is proud of the armed forces who dedicate their lives to the defence of the country.

**PRIYA/1113**

**SUDHA DP-I 29-01-2026**

**RAJNATH- BEATING RETREAT**

Defence Minister Rajnath Singh today said that the Beating Retreat ceremony is a solemn and dignified tradition that brings the Republic Day celebrations to a close. In a social media post, Mr Singh said, the ceremony reflects the discipline, unity and timeless ethos of the Armed Forces. The Minister further said that the ceremony stands as a symbol of national pride and military heritage against the grandeur of Vijay Chowk.

**<><>PRIYA/DRISHTI/1117 HRS**

**SUDHA : SAPNA DPP 29.01.2026**

**LS-HOUSING**

The government has said that over one crore 64 lakh houses have been sanctioned so far under the Pradhan Mantri Awas Yojana (Urban) since its inception. This was stated by the Union Minister of State for Housing and Urban Affairs Tokhan Sahu while replying to supplimentaries in the Lok Sabha today.

The Minister said that out of the total sanctioned houses, more than 98 lakh houses have been completed and were handed over to the beneficiaries. He said, over one crore people have availed the benefit of this scheme with the central assistance of two lakh crore rupees. He said, the government is working with the vision of Sabka Saath-Sabka Vikas and with this mantra, over 22 lakh houses have been sanctioned to people belonging to minority communities, 24 lakh houses to scheduled tribe and scheduled caste communities and 42 lakh houses to OBC communities. Mr Sahu also said that 90 lakh houses have been sanctioned to women.

**<><><> Anand/Bhupendra/Mail/1151 hrs**

**SUDHA : SAPNA DP-I 29.01.2026**

**PIYUSH GOYAL-FTA**

Piyush Goyal has strongly rejected the criticism levelled by Congress leader Jairam Ramesh on the India-European Union Free Trade Agreement (FTA), asserting that the agreement is a win-win deal for both India and the EU. Responding to the charges, Mr Goyal said it was surprising to see criticism from those who could not take timely decisions when they were in power. In a series of tweet, He said the country had paid a heavy price for such inaction in the past. Answering to the claim of Jairam Ramesh, the Minister said the deal brings together economies with a combined GDP of 25 trillion dollars.He added It is not a zero sum deal but a win-win deal which will empower India's economic growth and create a plethora of opportunities for our businesses and people.

**<><>SANJEEV/MAIL/1148 HRS**